# DD9 వార్త
తెలుగు దినపత్రిక

www.dd9vaartha.com

సంపుటి : 01 సంచిక : 156 శుక్రవారం, 23, 2026 , పేజీలు - 06 వెల : 3/-


**నిత్యసత్యం**

అసూయతో బతికేవారికి సరైన నిద్ర ఉండదు. అహంకారంతో బతికేవారికి సరైన మిత్రులుండరు. అనుమానంతో బతికేవారికి సరైన జీవితమే ఉండదు.

## నైనీ కోల్ బ్లాక్ వివాదం

- టెండర్ రద్దుపై రంగంలోకి దిగిన కేంద్ర బృందం

**హైదరాబాద్** నైనీ కోల్ బ్లాక్ టెండర్ల వివాదం కొత్త మలు పు తిరిగింది. ఈ వివాదంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని నిర్ణయి ంచింది. ఈ మేరకు కేంద్రం ఓ విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఇద్దరు కేంద్ర బొగ్గు శాఖ అధికారు లతో కూడిన ఈ బృందం త్వరలో రాష్ట్రానికి రానుంది. బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు త్వరలో రాష్ట్రానికి వచ్చి నైనీ కోల్ బ్లాక్ టెండర్ల రద్దుపై విచారణ జరపనున్నారు. అసలు టెండర్ రద్దు అవ్వడానికి గల కారణా లను తెలుసుకోనున్నారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్లపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క టెండర్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.



## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

- అక్కడ ఏం జరుగుతుందో మాకనవసరం
- ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా అధినూత కౌంటర్

**మాస్కో,జనవరి 22 :** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా మిగతా2లో...

## ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో సిఎం రేవంత్ భేటీ


**తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను వివరించిన సిఎం**

**3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ రోడ్‌మ్యాప్‌పై వివరణ**

**హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహణకు విజ్ఞప్తి**



**హైదరాబాద్,జనవరి 22 :** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంఎండీ జెరెమి జ్గన్స్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఏటా హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు నిర్వహించాలని కోరారు. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని ఎకనామిక్ ఫోరం బృందం ఆయనకు తెలిపింది. సీ4ఐఆర్ నెట్‌వర్క్ కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌తో నూ సీఎం భేటీ అయ్యారు. తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలను రేవంత్ వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్‌ను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. దావోస్ లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిాజ్గంన్స్, అ4ఎఖీ నెట్‌వర్క్ మిగతా2లో...



## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృతభారత్

**నేడు కేరళలో జెండా ఊపనున్న ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,జనవరి 22 :** తెలుగు రాష్ట్ర రైల్వే ప్రయాణికులకు శు భవార్త. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలుగు ప్రయాణికులకు అందుబాటులోకి రాబోతోంది. రెండు తెలుగు రాష్ట్రాల మీదుగా ఈ అమృత్ భారత్ రైలు నడవబోతోంది. 23న శుక్రవారం కేరళ మిగతా2లో...

## గవర్నర్ గెహ్లాట్ ఓ కీలుబొమ్మ: కర్నాటక సీఎం సిద్ధరామయ్య

**బెంగుళూరు:జనవరి 22 :** కర్నాటక అసెంబ్లీలో ఇవాళ గందరగోళం నెలకొన్నది. గవర్నర్ థావర్‌చాంద్ గెహ్లోట్ కేవలం రెండు లైన్ల ప్రసంగాన్ని మాత్రమే చదివి వినిపించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై విమర్శలు చేసింది. కేవలం మిగతా2లో...



## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

● బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది ● డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క హామీ

**కొమురం భీం,జనవరి 22 :** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ధి దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంద్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు.

మిగతా2లో...





## నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- లారీని ఢీకొట్టిన ప్రైవేట్ బస్సు
- బస్సు, లారీ డ్రైవర్ సహా క్లీనర్ మృతి

**నంద్యాల, 22 :** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నెల్లూరు నుంచి హైద్రాబాద్ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టైర్ పంక్చర్ అయి అదుపుతప్పి రోడ్డు డివైడర్ దాటి అవతలివైపు వస్తున్న మిగతా2లో...

## వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా ఆందోళన

**పార్లమెంట్ వేదికగా పోరాడుతాం: రాహుల్**



**న్యూఢిల్లీ,వజనవరి 22 :** ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానంలో కేంద్రం తీసుకువచ్చిన వికసిత్ భారత్–గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ బిల్లు 'వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా పేద ప్రజలంతా ఏకం కావాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు.

మిగతా2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

● బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు సిట్ నోటీసులు ● నేడు 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం



**హైదరాబాద్,జనవరి 22 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు అందజేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారు లు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. మిగతా2లో...

## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

● ఆస్ట్రేలియా తరహాలో కట్టడికి యత్నం ● సిఎం రేవంత్‌తో ప్రత్యేకంగా నారా లోకేశ్ భేటీ



**దావోస్,జనవరి 22 :** ఆస్ట్రేలియాలో 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియాను వినియోగించడం పై అక్కడి ప్రభుత్వం డిసెంబరు నుంచి నిషేధం విధించిందని, ఇలాంటి సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లోనూ అమలు చేసేందుకు పరిశీలిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ బృందం దావోస్‌లో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. దావోస్‌లో బ్లూమ్‌బర్గ్‌తో లోకేశ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఒక నిర్దిష్ట వయస్సు కంటే తక్కువ ఉన్న యువకులు అలాంటి ప్లాట్‌ఫామ్‌లలో ఉండకూడదు. ఎందుకంటే వారు బహిర్గతం చేసే కంటెంట్‌ను పూర్తిగా అర్థం చేసుకోలేరు. అందువల్ల, బలమైన, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ అవసరం కావచ్చు. ఆ దిశగా మేం ఆలోచిస్తున్నాం' అని లోకేశ్ వెల్లడించారు. దావోస్ పర్యటన లోనే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నారా లోకేశ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రెండు రాష్ట్రాల్లోని విద్యా

మిగతా2లో...

## ధాన్యం దిగుబడితో పాటు.. కొనుగోలులోనూ రికార్డు

● 25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్

● తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం ● ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంతో 14.20 లక్షల మంది రైతులకు లబ్ధి ● బోనస్‌తో కలిపి చెల్లించిన మద్దతు ధర మొత్తం 18,532.98 కోట్ల చెల్లింపు ● వరి కొనుగోలులో అగ్రస్థానంలో నిజమాబాద్,నల్లగొండ జిల్లాలు ● పౌర సరఫరాల ,నీటిపారుదల, వ్యవసాయ శాఖల విజయమన్న -మంత్రి ఉత్తమ్



2లో

## ఎకనమిక్ ఫోరమ్ ఎండి జెరెమితో సిఎ రేవంత్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కోఆర్డినేషన్ హెడ్ మంజు జార్జ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ విజన్ లక్ష్యాలతో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఫాలో అప్ సదస్సు నిర్వహించే ప్రతిపాదనలను చర్చించారు. ప్రతి ఏడాది జులైలో హైదరాబాద్‌లో వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఫాలో–అప్ సమావేశం నిర్వహించాలని ప్రతిపాదించారు. జనవరిలో జరిగే దావోస్ లో జరిగే సదస్సులోని చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలో అప్ సమావేశం ఉపయోగ పడుతుందన్నారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం భాగస్వామ్యంతో ఫాలో అప్ సదస్సు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న అవకాశాలు, పారిశ్రామిక రంగంలో ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు, ప్రభుత్వ విధానాలను ప్రపంచానికి చూపించాలనే ఆలోచనను పంచుకున్నారు. అందుకే హైదరాబాద్‌లో ఫాలో అప్ ఫోరమ్ నిర్వహించాలలని కోరారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం సానుకూలంగా స్పందించింది. వివిధ దేశాల నుంచి ప్రతిపాదనలు వచ్చినప్పటికీ.. సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని మేనేజింగ్ డైరెక్టర్ జెరెమిజ్గన్స్ తెలిపారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' జరుగుతోందని,సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్‌మ్యాప్, లక్ష్యాలను సీఎం వివరించారు. తెలంగాణ విజన్‌లోని విభిన్న కోణాలు వివిధ కోణాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమిజ్గ్గ÷న్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లో తాము భాగస్వామ్యం పంచుకుంటామన్నారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి ప్రయాణంలో కలిసి వస్తామనే సంకేతాలు ఇచ్చారు. హైదరాబాద్లో ప్రతిభావంతమైన మానవ వనరులున్నాయని అభిప్రాయపడ్డారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. స్కిల్ డెవెలప్మెంట్, స్పోర్ట్స్కు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బయోఏషియా 2024లో ప్రారంభించిన తెలంగాణ సెంటర్ ఫర్ ది ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ పురోగతిపై ఈ సమావేశంలో చర్చలు జరిగాయి. ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ భారత్లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ అదేనని గుర్తు చేశారు.

## ధాన్యం దిగుబడితో పాటు..కొనుగోలులోనూ రికార్డు

**హైదరాబాద్,జనవరి 22 :**
తెలంగాణా ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2025–26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖా రూపొందించిన ప్రణాలికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖా,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్య్రం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020–21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా రూపొందించిన మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు పక్రియ ముగిసిందని ఆయన వివరించారు. అందుకు పౌర సరఫరాల శాఖ సిబ్బంది పని తీరును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అధిక దిగుబడులతో పాటు రికార్డ్ స్థాయిలో కొనుగోలు చెసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థ కు సరఫరా చేయడంతో పాటు తెలంగాణా బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను పట్టి విదేశాలకు ఎగుమతి చేసేం దుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకు గాను రైతులను ప్రోత్సహి ంచేందుకు ప్రోత్సాహకాల ఆవశ్యకతను ఆయన వివరించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాదుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డు బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

## గ్రూప్-1పై తీర్పు వాయిదా

**హైదరాబాద్,జనవరి 22 :** గ్రూప్–1 పై గురువారం తెలంగా హైకోర్టు తీర్పు వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది. తీర్పు ఇంకా రెడీ కాలేదని హైకోర్టు డివిజన్ బెంచ్ వెల్లడించింది. గ్రూప్–1 పై వెలువరించాల్సిన తీర్పును వచ్చేనెల 5కు వాయిదా వేసింది. హైకోర్టు తీర్పుతో 563 మంది గ్రూప్–1 అధికారుల భవితవ్యం తేలనున్నది. టీజీపీఎస్సీ 2024 లో గ్రూప్ 1 పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. పరీక్షలో అవకతవకలు జరిగాయని హైకోర్టును ఆశ్రయించారు సెలెక్ట్ కాని అభ్యర్థులు. విచారణ అనంతరం సెలెక్షన్ లిస్టును రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించింది హైకోర్టు డివిజన్ బెంచ్. గత నెల 30 న పూర్తి వాదనలు విన్న హైకోర్టు డివిజన్ బెంచ్.. ఇవాళ నిర్ణయం వెల్లడించాల్సి ఉండగా వాయిదా పడింది.

## సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

**నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ**

**ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం**

**న్యూఢిల్లీ,జనవరి 22 :** తెలంగాణ లో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బొగ్గు శాఖ అధికారుల బృందం సింగరేణిలో పర్యటించనుంది. వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్–సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకు ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు (గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ. 47వేల కోట్లు చెల్లించాలి. నిబంధనలకు విరుద్ధంగా సీఎండీని మరో 4 ఏళ్లు అదనంగా కొనసాగించారు. ప్రస్తుతం సింగరేణిలో ఇన్‌ఛార్జి సీఎండీతో కాలం గడుపుతున్నారని కేంద్ర మంత్రి విమర్శించారు.



## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు జాతీయ భద్రతా మండలి సమావేశంలో పుతిన్ స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్‌లాండ్‌లో ఏం జరుగుతుందో మాకు అనవసరం. మొదటి నుంచి గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక చిన్న ప్రాంతంగానే చూసింది. ప్రస్తుతానికి ఈ అంశంపై ఎవరికీ పట్టింపు, ఆసక్తి లేదని నా ఉద్దేశం' పుతిన్ చెప్పారు. ఎవరెన్ని రకాలుగా బెదిరించినా.. ఈ విషయంలో రష్యా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్‌లాండ్ వ్యవహారం అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరించుకుంటాయని పుతిన్ చెప్పారు. 1917లో డెన్మార్క్.. వర్జిన్ దీవులను అమెరికాకు విక్రయించింది. 1867లో రష్యా.. అలస్కాను యూఎస్‌కు 7.2 మిలియన్ డాలర్లరకు అమ్మిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు పుతిన్. గాజాలో యుద్ధాన్ని అంతం చేయడానికి ట్రంప్ ప్రతిపాదించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'పై కూడా పుతిన్ స్పందించారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందిన పత్రాలను పరిశీలించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ శాంతి భద్రత కోసం చేసే ప్రయత్నాలకు రష్యా ఎప్పుడూ మద్దతిస్తుందన్నారు. గాజా శాంతి ప్రణాళికకు 1 బిలియన్ డాలర్ల సొమ్ము విరాళంగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా పుతిన్ ప్రకటించారు.

## తిరువనంతపురం-చర్లపల్లి మధ్య అమృతభారత్

(మొదటి పేజీ తరువాయి)

రాజధాని తిరువనంతపురం నుంచి ఈ రైలును ప్రధానమంత్రి మోదీ ప్రారంభించను న్నారు. తిరువనంతపురం– చర్లపల్లి మధ్య ఈ అమృత భారత్ రైలు నడవనుంది. అప్పటికే చర్లపల్లి–ముజఫర్ పూర్ (బీహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. తిరువనం తపురం–చర్లపల్లి మధ్య నడిచే ఈ రైలు తెలంగాణకు కేటాయించిన రెండో అమృత్ భారత్ రైలు. ఈ రైలు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి ఉదయం 7.15కు బయలుదేరి.. మరుసటి రోజు (బుధవారం) మధ్యాహ్నం 2.45కు తిరువనంతపురం చేరుకుంటుంది. అక్కడి నుంచి తిరిగి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి, తర్వాతి రోజు రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. రైలు తెలంగాణలోని నల్గొండ, మిర్యాలగూడ స్టేషన్లతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆధునిక పద్ధతుల్లో, స్వదేశీ సాంకేతికతతో డిజైన్ చేశారు. వివిధ సౌకర్యాలను అందించే ఈ రైళ్లు అందుబాటు ధరల్లోనే ప్రయాణికులకు సేవలు అందించబోతున్నాయి.

## గవర్నర్ గెహ్లాట్ ఓ కీలుబొమ్మ: కర్నాటక సీఎం సిద్ధరామయ్య

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభ పంక్తులు మాత్రమే చదవి గెహ్లాట్ తన ప్రసంగాన్ని ముగించేశారు. ఆర్థికంగా, సామాజిక అభివృద్ధి పరిచేందుకు తన రాష్ట్రం కట్టుబడి ఉందని, జై హింద్.. జై కర్నాటక అని ఆయన హిందీలో ప్రసంగాన్ని చదివి వినిపించారు. గవర్నర్ థావర్‌చాంద్ తన ప్రసంగాన్ని అర్థాంతరంగా ముగించడంతో కాంగ్రెస్ సభ్యులు విస్మయం వ్యక్తం చేశారు.షేమ్ షేమ్ అని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు. రాజ్యాంగాన్ని గవర్నర్ గెహ్లాట్ ఉల్లంఘించారని సీఎం సిద్ధరామయ్య అన్నారు. ప్రభుత్వం రాసిచ్చిన పూర్తి ప్రసంగాన్ని ఆయన చదవలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి కీలుబొమ్మగా గవర్నర్ గెహ్లాట్ మారినట్లు పేర్కొన్నారు. గవర్నర్ ప్రవర్తన పట్ల సుప్రీంకోర్టును ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు సీఎం సిద్ధరామయ్య తెలిపారు. కర్నాటక సర్కారు రూపొందించిన ప్రసంగంలోని 11 పేరాలపై గవర్నర్ థావర్‌చాంద్ అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

## నంద్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

లారీని ఢీకొట్టింది. సిరువెళ్ల మెట్ట పై ట్రావెల్స్ బస్సు, లారీ దగ్ధం అయ్యాయి. బస్సు, లారీ మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలిపోయాయి. బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్ మంటల్లో మృతి చెందగా బస్సు ఢీకొని లారీ క్లీనర్ మృతి చెందాడు. పలువురికి గాయాలు అయ్యాయి. మంటలు చెలరేగిన వెంటనే అటుగా వెళ్తున్న వాహనదారులు అద్దాలు పగలగొట్టడంతో బయటికి వచ్చారు బస్సులోని ప్రయాణీకులు. పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పివేశారు. సిరువెళ్ల బస్, లారీ దగ్ధం ఘటనలో శ్రీవాణి ఆటో మొబైల్స్ కంటైనర్ లారీలో బైక్ లు రవాణా చేస్తూ దగ్ధం అయ్యింది. ప్రమాద సమయంలో బస్సులో 36 మంది ప్రయాణీకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మొత్తం ప్రయాణీకులు క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. బస్సు డ్రైవర్ ఓబులేసు అలియాస్ భాస్కర్, (50) సజీవ దహనం అయ్యారు. కడప నివాసిగా గుర్తించారు. మృతిచెందిన లారీ డ్రైవర్, క్లీనర్ లను ఇంకా గుర్తించలేదు. నంద్యాల జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న ఆరుగురు సిరువెళ్ల బస్సు దగ్ధం బాధితులు.. ఇద్దరికి తీవ్రగాయాలు, నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. నంద్యాల ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ఎస్పీ సునీల్ షెరాన్.. బాధితుల నుంచి ప్రమాదంపై వివరాలు తెలుసుకున్నారు. బస్సు దగ్ధం ఘటనలో గాయపడిన వారు హైద్రాబాద్ వాసులున్నారు.. చికిత్స పొందుతున్న శ్రీనివాసరెడ్డి, హరీష్, సునీత, గాయపడిన మరో ముగ్గురిని పోలీసులు హైద్రాబాద్ కు పంపించారు. సిరువెళ్ల బస్సు దగ్ధమైన ఘటన లో ప్రయాణీకుల ప్రాణాలు కాపాడటంలో కీలకంగా వ్యవహరించిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు క్లీనర్. క్లీనర్ అప్రమత్తం కాకుంటే ప్రయాణీకుల ప్రాణాలు గాల్లో కలిసేవని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు క్లీనర్ కు ప్రయాణీకులు కృతజ్ఞతలు తెలిపారు. క్లీనర్ ను అభినందించిన పోలీసులు. ప్రయాణీకులను కాపాడిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు క్లీనర్ సురేంద్ర సకాలంలో స్పందించడంతో ముప్పు తప్పింది.

## వీబీ జీ రామ్ జీ'కు వ్యతిరేకంగా ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం తెచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని వెనక్కి తీసుకుని ఎంజీఎన్ఆర్ఈజీఏను పునరుద్ధరించేంత వరకూ తాము పోరాడతామని చెప్పారు. దీనిపై పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లోనూ పోరాటం సాగిస్తామని తెలిపారు. మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం ఉద్దేశం, గతంలో తీసుకువచ్చిన 'మూడు నల్ల వ్యవసాయ చట్టాల' ఉద్దేశం ఒకటేనని విమర్శించారు. జవహర్ భవన్‌లో గురువారం నాడు జరిగిన నేషనల్ ఎంజీఎన్ఆర్ఈజీఏ కార్మికుల సమావేశంలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పాటు ఉద్దేశానికే చరమగీతం పాడాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. రాజుల పాలనలా ఇండియాను మార్చాలని బీజేపీ అనుకుంటోందన్నారు. పేద ప్రజలందరికీ పని హక్కును ఎంజీఎన్ఆర్ఈజీఏ కల్పిస్తే, ఆ ఉద్దేశాన్ని దెబ్బతీయడమే బీజేపీ, మోదీ కోరిక అని తప్పుబట్టారు. కొద్దికాలం క్రితం మూడు నల్ల వ్యవసాయ చట్టాలను వాళ్లు తెచ్చారని, అంతా కలిసికట్టుగా ప్రభుత్వంపై పోరాటం జరిపామని, రైతులు దాన్ని అడ్డుకున్నారని గుర్తు చేసారు. దాంతో ఆ నల్ల చట్టాలను కేంద్రం రద్దు చేసిందన్నారు. కేంద్రాన్ని అడ్డుకునేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతిఒక్కరూ ఐక్యంగా నిలబడినప్పుడే కేంద్రం వెనక్కి తగ్గుతుందన్నారు. ఈ సదస్సులో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాకు పిల్లలను దూరం చేసే యోచన

(మొదటి పేజీ తరువాయి)

సంస్కరణలు, ఐటీ అభివృద్ధి, నైపుణ్యాభివృద్ధిపై నిర్మాణాత్మక చర్చలు జరిపాం. పరస్పర సహాయ సహకారాలతో దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు అత్యంత వేగంగా వృద్ధి చెందుతాయని విశ్వసిస్తున్నా. వేర్వేరు రాష్ట్రాలుగా పెట్టుబడుల కోసం పోటీ పడినా.. కలిసి కట్టుగా దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం అని లోకేశ్ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలకు 50% సీట్లు కేటాయించాలి



**నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు రాజకీయంగా సముచిత వాటా దక్కాలని, అందులో భాగంగా జనరల్ స్థానాల్లో 50 శాతం సీట్లను బీసీ అభ్యర్థులకే కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నిజామాబాద్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ. జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు ప్రస్తుతం అందుతున్న 32 శాతం రిజర్వేషన్లు ఏమాత్రం సరిపోవన్నారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నించినప్పటికీ, కొందరు కోర్టులను ఆశ్రయించి అడ్డుకోవడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభల్లో మరియు స్థానిక సంస్థల్లో బీసీలకు న్యాయం జరగాలంటే జనరల్ స్థానాల్లోనూ వారికి ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో సింహభాగం సీట్లను బీసీలకే కేటాయిస్తామని సానుకూలంగా స్పందించారు. బీజేపీ పార్టీ ఎల్లప్పుడూ బీసీల ఉన్నతికి కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దినేష్ హామీ పట్ల బీసీ సంఘం నేతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బుస్స ఆంజనేయులు, దర్శనం దేవేందర్, శ్రీలత, చంద్రకాంత్, రేఖ, బాలన్న, ఆర్టీసీ శ్రీనివాస్, కర్లం రాములు, నారాయణ, సుదర్శన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లివర్ సమస్యతో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్

**- మాజీ ఎఎంసి చైర్మన్‌కు ఎమ్మెల్యే పరామర్శ**



**గుడిహత్నూర్ డిడి9 వార్త:** మండల ఈనాడు రిపోర్టర్ మురళి లివర్ సమస్యతో నిర్మల్ పట్టణంలోని ఎన్?బీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అలాగే, నిర్మల్ మాజీ ఎఎంసి చైర్మన్ ముత్యం రెడ్డి కూడా లివర్ సమస్యతో అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటంతో, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారిని కూడా ప్రత్యేకంగా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులను కోరారు. త్వరగా కోలుకొని సాధారణ జీవితానికి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైవర్లు రహదారి రక్షకులు కావాలి : ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ





**నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు రహదారి నిబంధనలు పాటించడంతో పాటు ప్రమాద బాధితులను ఆదుకునే రహదారి రక్షకులుగా మారాలని ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ పిలుపునిచ్చారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు గురువారం పోలీస్ కమిషనరేట్?లోని కమాండ్ కంట్రోల్ హాల్?లో ఢిల్లీకి చెందిన సేవ్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రతి చిన్న ప్రమాదం నుంచి ఒక పాఠం నేర్చుకోవాలని, నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి లభించే రక్షణలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు ఉచిత వైద్య సదుపాయాల గురించి డ్రైవర్లకు వివరించారు. ముఖ్యంగా ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు ప్రాథమిక చికిత్స అందించే సి.పి.ఆర్ విధానంపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. అంబులెన్స్?లలో బాధితులను తరలించే సమయంలో పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. జిల్లా రవాణా అధికారి జే.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. రహదారి భద్రత అనేది సామాజిక బాధ్యత అని, డ్రైవర్లు క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరారు. ఈ సదస్సులో ట్రాఫిక్ సిఐ పి. ప్రసాద్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎమ్. వినోద్, ఎస్సై సంజీవరావు, సేవ్ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు ఏంజెల్ భాటియా, శివమ్ సింగ్, వర్షాతో పాటు పెద్ద సంఖ్యలో ఆటో, ఆర్టీసీ, లారీ, అంబులెన్స్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్సై భాస్కర చారి




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని, డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం బోధన్ పట్టణంలో లారీ యూనియన్ సభ్యులు, డ్రైవర్లు మరియు క్లీనర్లకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై భాస్కరాచారి మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా అధిక వేగంతో వాహనాలు నడపరాదని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలసటగా ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ ఇన్చార్జ్ ఎస? మహేశ్ మాట్లాడుతూ.. ప్రతి డ్రైవర్ రహదారి నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ ప్రతినిధులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యుడి అరెస్టు

**-ఐదు తులాల బంగారం, కిలో వెండి రికవరీ :**

**బోధన్ ఏసీపీ శ్రీనివాస్**




**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** బంగారు దుకాణాలే లక్ష్యంగా తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆట కట్టించారు బోధన్ పోలీసులు. పక్కా ప్రణాళికతో దొంగతనాలకు పాల్పడుతున్న ఈ ముఠాలోని ఒక సభ్యుడిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి భారీగా సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బోధన్? ఏసీపీ శ్రీనివాస్? వెల్లడించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్?లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గత ఏడాది డిసెంబర్ 21న బోధన్? పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న ఒక బంగారు దుకాణంలో అర్ధరాత్రి సమయంలో దొంగలు పడ్డారు. దుకాణం తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు, అక్కడ ఉన్న విలువైన బంగారు, వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు, దీనిని ఒక సవాల్?గా తీసుకున్నారు. ఈ కేసు ఛేదనకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. దర్యాప్తులో భాగంగా ఘటనా స్థలంలోని క్లూస్ టీమ్ ఆధారాలు, నిజామాబాద్ నుండి మహారాష్ట్ర సరిహద్దు వరకు ఉన్న సీసీ టీవీ ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో నిందితులు మహారాష్ట్రకు చెందిన అంతర్రాష్ట్ర ముఠాగా గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన బోధన్ పోలీసులు మహారాష్ట్ర పోలీసులతో నిరంతరం సంప్రదింపులు జరిపి, సమాచారాన్ని పంచుకున్నారు. వారి సహకారంతో ముఠా సభ్యుడైన మమ్మద్? మూల సబ్ షేక్?ను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుండి 5 తులాల బంగారం, ఒక కిలో వెండిని పోలీసులు రికవరీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ కేసును ఛేదిం చడంలో అంకితభావంతో పనిచేసిన స్థానిక పోలీసులను, కీలక సమాచారాన్ని అందించి సహకరించిన మహారాష్ట్ర పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. అంతర్రాష్ట్ర స్థాయిలో సమన్వ యంతో పనిచేయడం వల్లే నిందితుడిని పట్టుకోగలిగామని ఆయన పేర్కొన్నారు. వ్యాపారులు తమ దుకాణాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని, నాణ్యమైన సీసీ కెమెరాలు, సెంట్రల్ లాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమా


# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ, సాక్స్‌ల పంపిణీ



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** బోధన్ మండలంలోని పెంటాకలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.భూమయ్య అప్పా తన ఉదారతను చాటుకున్నారు. గురువారం పాఠశాలలో చదువుతున్న 43 మంది విద్యార్థులకు ఆయన స్వంత ఖర్చులతో షూ, సాక్స్?లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాలకు క్రమశిక్షణతో రావాలని, చలికాలంలో మరియు వర్షాకాలంలో పాదరక్షలు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ చిన్న సాయం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. హెచ్?ఎం భూమయ్య అప్పా చేసిన ఈ వినూత్న కార్యక్రమాన్ని ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. ప్రధానోపాధ్యాయుని చేతుల మీదుగా షూ అందుకున్న విద్యార్థుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : డీఎంహెచ్ఓ రాజశ్రీ హెచ్చరిక

**-అనుమతి లేని క్లినిక్ సీజ్**



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** బోధన్? పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా, ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఓ ఆర?ంపీ క్లినిక్?ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గురువారం సీజ్? చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. కుమ్మన్ పల్లి గ్రామానికి చెందిన నరసింహారెడ్డి అనే వ్యక్తి బోధన్? పట్టణంలో ఎటువంటి వైద్య అర్హత లేకపోయినా క్లినిక్? నిర్వహిస్తూ ప్రజలకు వైద్యం అందిస్తున్నాడు. అర్హత లేని వ్యక్తి వైద్యం చేయడంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు పలు ఫిర్యాదులు అందాయి. దీంతో స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్? రాజశ్రీ, అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్? సమంతలు పోలీసుల సహకారంతో సదరు క్లినిక్?పై మెరుపు దాడులు నిర్వహించారు. తనిఖీల అనంతరం డీఎంహెచ్?ఓ రాజశ్రీ మాట్లాడుతూ.. కేవలం ప్రథమ చికిత్స చేయడానికి మాత్రమే పరిమితం కావాల్సిన వారు, నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్?లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి క్లినిక్?లలో చికిత్స పొంది ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ప్రజలకు సూచించారు. అర్హత గల వైద్యుల వద్దే చికిత్స పొందాలని కోరారు. రానున్న రోజుల్లో ఇలాంటి క్లినిక్?లపై నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో బోధన్? ఎస్?హెచ్?ఓ వెంకటనారాయణతో పాటు డాక్టర్? శేఖర్?, రవి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా పరికరాల పంపిణీ



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :**
పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సామాజిక సంస్థలు తోడ్పాటు అందించడం అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. బోధన్ పట్టణంలోని దార్లుమ్ ఉర్దూ మీడియం పాఠశాలలో గురువారం ఏకేజీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా జామెట్రీ బాక్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థులు గణితం వంటి సబ్జెక్టుల్లో రాణించాలంటే అవసరమైన పరికరాలు ఉండాలని, ఆ దిశగా తాము ఈ చిన్న ప్రయత్నం చేశామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని పెంచుతాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏకేజీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు సుల్తాన్, చిత్రాల చిన్న, అర్షద్ పాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఫ్, సామాజిక కార్యకర్త సనా పటేల్ తదితరులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# సాలూర హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :**
యోధ్య ధామంలో అభినవ రామయ్య విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని సాలూర మండల కేంద్రం భక్తి పారవశ్యంలో మునిగితేలింది. గురువారం మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం వద్ద భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించారు. యుగపురుషుడు శ్రీరాముడు అయోధ్యలో కొలువుదీరుతున్న శుభవేళను పురస్కరించుకుని, స్థానిక హనుమాన్ మందిరాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేకువజామునే స్వామివారికి విశేష అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. హనుమత్ సన్నిధిలో శ్రీరామ చంద్రుని స్మరిస్తూ భక్తులు సామూహిక భజనలు నిర్వహించారు. : ఈ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం సాకారం కావడం హిందూ సమాజానికే గర్వకారణమని ఈ సందర్భంగా భక్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోని యువకులు, పెద్దలు స్వచ్ఛందంగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# చదువుల తల్లిగా మారిన జిల్లా కలెక్టర్

## - కేజీబీవీలో విద్యార్థులతో కలిసి చెస్ ఆడిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :**
నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం జిల్లా కేంద్రంలోని గంగాస్థాన్ ప్రాంతంలో ఉన్న నార్త్ మండల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఒక అధికారిలా కాకుండా, విద్యార్థులతో ఒక ఉపాధ్యాయురాలిగా, ఒక స్నేహితురాలిగా కలిసిపోయి అందరినీ ఆశ్చర్యపరిచారు. పాఠశాలలోని తరగతి గదులను సందర్శించిన కలెక్టర్, విద్యార్థినుల సామర్థ్యాన్ని పరీక్షించారు. స్వయంగా బోర్డుపై చాక్ పీస్ పట్టి తెలుగు, ఆంగ్లం, హిందీ సబ్జెక్టుల్లోని పలు అంశాలను రాసి విద్యార్థినులకు వివరించారు. వారు అడిగిన సందేహాలను తీరుస్తూ ఉపాధ్యాయురాలిగా మారిపోయారు. అనంతరం విద్యార్థినులకు



తాను తెచ్చిన బిస్కెట్లు, చాక్లెట్లను పంపిణీ చేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. భోజన విరామ సమయంలో కొందరు బాలికలు చెస్ ఆడుతుండగా గమనించిన కలెక్టర్ వారితో కలిసి నేలపై కూర్చున్నారు. విద్యార్థినులతో పోటీ పడి చెస్ ఆడుతూ వారిని ప్రోత్సహించారు. కలెక్టర్ తమతో కలిసి ఆటలాడడంతో విద్యార్థినులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాలలోని డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ ప్రాంతాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా? లేదా? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ.. విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. చదువుతో పాటు ఆరోగ్యం, క్రీడల్లోనూ విద్యార్థినులు రాణించాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బోధన్ ప్రభుత్వ గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన చైర్మన్ రాజారెడ్డి



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :**
గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు, నిరుద్యోగుల సౌకర్యార్థం గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతా రెడ్డి రాజారెడ్డి అన్నారు. గురువారం ఆయన బోధన్ పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా గ్రంథాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ (శుద్ధి చేసిన మంచినీటి యంత్రాన్ని) ఆయన ప్రారంభించి పరిశీలించారు. పాఠకులకు అందుతున్న కనీస సౌకర్యాల గురించి అక్కడి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, దినపత్రికల వివరాలను రిజిస్టర్లలో తనిఖీ చేశారు. అనంతరం గ్రంథాలయ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. గ్రంథాలయ ప్రాంగణాన్ని నిరంతరం శుభ్రంగా ఉంచాలని, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని ఆదేశించారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై అధికారుల ఆకస్మిక తనిఖీ

## - నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్





**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :**
రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బోధన్ పట్టణంలో ఎన్నికల ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా గురువారం నిజామాబాద్ అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సంయుక్తంగా బోధన్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశమైన వారు, ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బంది నియామకం వంటి అంశాలపై ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ పరిధిలో సాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కూడా అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కార్యాలయం సందర్శన అనంతరం అధికారులు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేయనున్న నామినేషన్ కేంద్రాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్ల ఏర్పాటు, త్రాగునీరు, విద్యుత్ మరియు ఇతర కనీస సదుపాయాలు పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎక్కడా లోపాలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజమే లక్ష్యం



**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :**
దేశాన్ని క్షయ రహితంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ఎడపల్లి మండలంలో ఉత్సాహంగా సాగింది. గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామస్థులకు క్షేత్రస్థాయిలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి వినీత్ రెడ్డి మాట్లాడుతూ.. టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి నివారించేందుకు ప్రతి గ్రామంలో ఈ తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు. దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. ప్రజలందరూ ఆరోగ్య స్పృహతో ఉండి, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఇటువంటి వ్యాధులను దరిచేరకుండా చూసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సందర్శించిన సర్పంచ్ కందగట్ల రామ్ చందర్ మాట్లాడుతూ.. బాధితులకు అందుతున్న వైద్య సేవలు, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీని పూర్తిగా నయం చేయవచ్చని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎడపల్లి ఎంపీడీఓ తీరుపై ఉద్యోగ సంఘాల ఆగ్రహం

**బోధన్, నిజామాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :**
ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉన్నతాధికారి ప్రవర్తన వివాదాస్పదంగా మారింది. ఎంపీడీఓ శంకర్ తన పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నారంటూ సీనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణ చేసిన ఆరోపణలు మండలంలో కలకలం రేపాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులు గురువారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కార్యాలయానికి చేరుకున్న యూనియన్ నాయకులు, ఎంపీడీఓ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మహిళా ఉద్యోగులు, ఇతర సిబ్బంది పట్ల గౌరవంగా వ్యవహరించాలని, అధికారుల హోదాను మరిచి దురుసుగా ప్రవర్తించడం సరికాదని స్పష్టం చేశారు. కార్యాలయ వాతావరణం దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అన్యాయానికి గురైన సీనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణకు సంఘం అండగా ఉంటుందని, ఆమెకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని యూనియన్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీడీఓతో మాట్లాడిన సంఘం సభ్యులు, ఉద్యోగుల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఈ విచారణలో పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ యూనియన్



నాయకులు, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల భవితకు భరోసానివ్వాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నిజమాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థినులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా వారిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కపిల హోటల్?లో కేజీబీవీ ప్రత్యేక అధికారులు, వార్డెన్లు, కేర్? టేకర్లకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బాలికల భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. బాలికలపై జరుగుతున్న లైంగిక దాడుల కేసుల్లో ఎక్కువగా తెలిసిన వారే నిందితులుగా ఉంటున్నారని, ఈ విషయంలో విద్యార్థినులకు పరిపూర్ణమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థినుల మానసిక స్థితిని గమనిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని, సమస్యలను నిర్భయంగా చెప్పుకునేలా వారిపై ఆప్యాయతను ప్రదర్శించాలని సూచించారు. కేజీబీవీలు, మోడల్ స్కూల్?లలో అవసరమైన సదుపాయాల కల్పనకు తాను ప్రత్యేక చొరవ చూపుతానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలల్లో ఎలాంటి వసతులు కావాలన్నా సంకోచించకుండా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలు, ఇతర నైపుణ్యాలలో ప్రతిభ చాటేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, నిజామాబాద్, కామారెడ్డి, మంచిర్యాల జిల్లాల జీసీడీవోలు సుకన్య, భాగ్యలక్ష్మి, విజయలక్ష్మి వివిధ పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి దర్శనానికి కాలినడకన



**బోధన్, నిజమాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చదువుల తల్లి బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకునేందుకు గ్రామ యువకులు గురువారం బాసర క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు. ఏటా వసంత పంచమి వేళ బాసర అమ్మవారిని దర్శించుకోవడం తమకు ఆనవాయితీగా వస్తోందని యువకులు తెలిపారు. జై సరస్వతి మాత, జై శ్రీరామ్ నినాదాల మధ్య యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాలినడకన క్షేత్రానికి చేరుకుని అమ్మవారికి మొక్కులు చెల్లించుకోనున్నారు. అందరికీ విద్య, బుద్ధిని ప్రసాదించాలని, చదువుల తల్లి దీవెనలు గ్రామంపై ఉండాలని కోరుకుంటూ ఈ యాత్ర చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. యువకుల పాదయాత్రతో ఉట్పల్లి గ్రామ పురవీధులు భక్తి నినాదాలతో మారుమోగాయి. గ్రామ పెద్దలు, మహిళలు పాదయాత్రకు బయలుదేరిన యువకులకు వీడ్కోలు పలికారు. ఎటువంటి అపశ్రుతులు కలగకుండా అమ్మవారి కృపతో యాత్ర విజయవంతం కావాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉట్పల్లి గ్రామ యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు చేరువగా కార్పొరేట్ వైద్యం

**- నేడే బోధన్‌లో లయన్స్ జనరల్ ఆస్పత్రి ప్రారంభం**

**బోధన్, నిజమాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** బోధన్ ప్రాంతంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ఖర్చుతో కూడిన మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ చారిటబుల్ ట్రస్ట్ మరో బృహత్తర ప్రాజెక్టును చేపట్టింది. ఇరవై ఏడేళ్లుగా కంటి వైద్య రంగంలో అద్భుత సేవలు అందిస్తున్న ఈ ట్రస్ట్, ఇప్పుడు రూ. 2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన లయన్స్ జనరల్ హాస్పిటల్ను శుక్రవారం ప్రారంభించనుంది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వైద్యం సామాన్యులకు భారం కాకూడదనే లక్ష్యంతో, మున్సిపల్ కమ్యూనిటీ భవనంలో 20 పడకలతో ఈ ఆస్పత్రిని తీర్చిదిద్దారు. ఇద్దరు ఎండీ ఫిజీషియన్స్, ముగ్గురు ఎంబీబీఎస్ వైద్యులను నియమించి, 24 గంటల పాటు అత్యవసర సేవలు అందేలా ఏర్పాట్లు చేశారు.




అధునాతన వైద్య పరికరాలను సమకూర్చడం ద్వారా మారుమూల గ్రామ ప్రజలకు సైతం నాణ్యమైన చికిత్సను అందుబాటులోకి తెచ్చారు. గతంలో లక్షలాది మందికి ఉచిత కంటి శస్త్రచికిత్సలు నిర్వహించి రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు పొందిన ఈ సంస్థ, ఇప్పుడు జనరల్ హాస్పిటల్ ద్వారా తన పరిధిని విస్తరించింది. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచనలు, కలెక్టర్ సహకారంతో ఈ ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసుకుంది. భవిష్యత్తులో ఈ కేంద్రం పేద రోగులకు కొండంత అండగా నిలుస్తుందని ట్రస్ట్ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు.




# బోధన్‌లో తప్పిన పెను ప్రమాదం

**-కాలువలోకి దూసుకెళ్లిన పాఠశాల బస్సు**






**బోధన్, నిజమాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** బోధన్ పట్టణంలో గురువారం సాయంత్రం భారీ ప్రమాదం తృటిలో తప్పింది. పట్టణంలోని చెక్కి తలాబ్ వద్ద శ్రీసాయి ప్రసన్న హైస్కూల్?కు చెందిన స్కూల్ బస్సు అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనతో ఒక్కసారిగా స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో పాఠశాల విద్యార్థులు ఉన్నారు. బస్సు అదుపు తప్పి కాలువలోకి ఒరుగుతున్న విషయాన్ని గమనించిన స్థానికులు క్షణాల్లో స్పందించారు. వెంటనే బస్సు వద్దకు చేరుకుని, అద్దాలు, తలుపుల ద్వారా పిల్లలను ఒక్కొక్కరిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. దైవకృప వల్ల ఈ ప్రమాదంలో ఏ విద్యార్థికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పాఠశాల ముగిసిన అనంతరం విద్యార్థులను ఇంటికి తీసుకెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు అదుపు తప్పడానికి డ్రైవర్ నిర్లక్ష్యం కారణమా లేదా బస్సులో ఏవైనా సాంకేతిక లోపాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బస్సును కాలువలో నుండి బయటకు తీసేందుకు చర్యలు చేపట్టారు.

# కామారెడ్డి జిల్లాలో పాఠశాలలు, జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు





**కామారెడ్డి, జనవరి 22(డిడి9 వార్త):** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి, దోమకొండ మండలాల్లోని పలు పాఠశాలలు మరియు జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పల్వాయి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పోస్సాయణపేట, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల రామారెడ్డి, సోషల్ వెల్ఫేర్ పాఠశాల దోమకొండతో పాటు జూనియర్ కళాశాల దోమకొండలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శ్రవణ్, ఇర్షాద్, శంకర్, రఫీ, స్నిగ్ధ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాదచారులుగా నడిచే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బస్సులు మరియు ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో పాటించాల్సిన భద్రతా నియమాలను విద్యార్థులకు సరళమైన భాషలో వివరించారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్న బాధ్యతాయుతమైన అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సహాయం చేసే గుడ్ సమారిటన్?లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు, ప్రోత్సాహకాలపై కూడా అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం



విద్యుత్ వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఎడపల్లి మండలంలోని మంగళ్?పహాడ్? గ్రామంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ చేపూరి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి అధికారులు గ్రామమంతా పర్యటించారు. గ్రామస్తులతో నేరుగా మాట్లాడిన అధికారులు వారి విద్యుత్ కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో వేధిస్తున్న లో-ఓల్టేజ్ సమస్య, ఇళ్లపై ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు, పాడైపోయిన విద్యుత్ స్తంభాల గురించి ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ.. గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, ప్రమాదకరంగా ఉన్న తీగలను సరిచేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ వినియోగం విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు కోరారు. సక్రమంగా విద్యుత్ బిల్లులు చెల్లించి శాఖ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

**- సమస్యలు, సందేహాలకు టోల్‌ఫ్రీ నెంబర్ 1916**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాలు**






**కామారెడ్డి, జనవరి 22(డిడి9 వార్త):** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో త్రాగునీటి సరఫరా--వేసవి కార్యాచరణ ప్రణాళిక, కంపోస్ట్ షెడ్ వినియోగం (జు+ూ), నర్సరీలు, తోటల పెంపకం, గ్రామ పంచాయతీ ఆస్తుల నిర్వహణ, ఇందిరమ్మ ఇళు ్లు, పారిశుధ్యం, పన్నుల వసూలు (ణజదీ), జజ ఛార్జీలు, ట్రాక్టర్ జువీ× చెల్లింపులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ాూజ (ాదీ), ాజు, జుజు/ణజు (వీదీ), ణ=ణూ,్గా జజుూ, ణూూ, ాణ హౌసింగ్, ఋఞూూ, వీుణూలు, వీూలు తదితర అధికారులు పాల్గొన్నారు. పలు ఎజెండా అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో ఈ నెలాఖరులోపు మండల అధికారులు, సర్పంచ్?లతో సమావేశాలు నిర్వహించి, ఫిబ్రవరి 1 నుండి ఫిబ్రవరి 20, 2026 వరకు గ్రామాల వారీగా స్పెషల్ డ్రైవ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో వార్డు వారీగా బోర్లు, హ్యాండ్ పంపులు, ఓవర్?హెడ్ ట్యాంకులు, పైప్?లైన్లను పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు. పని చేయని మోటార్లు, పైప్?లైన్ లీకేజీలు, బ్రేక్?డౌన్?లను వెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని, త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని తెలిపారు. అవసరమైన చోట అద్దె బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యామ్నాయ నీటి వనరులను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో మద్నూర్ మండలం 75 శాతం పనులు పూర్తి చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని ప్రశంసించారు. మిగిలిన 25 శాతం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ణ=ణూ ద్వారా నర్సరీలు ఏర్పాటు చేసి ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మదన్ మోహన్ (లోకల్ బాడీ), =ఔ ాజు రాజేందర్ కుమార్,్గా జజుూ చందన్ నాయక్, =ఔ జుజులు తదితరులు పాల్గొన్నారు. త్రాగునీటి సమస్యలు, అత్యవసర సేవలు, సందేహాల కోసం ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 1916 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి




క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి జాతీయ స్థాయికి ఎదగాలని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని ఇండోర్ మైదానంలో 69వ ఎసీఎఫ్ అంతర్ జిల్లాల సాఫ్ట్?బాల్ (అండర్-17) బాలబాలికల పోటీలను ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజక వర్గంలో క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలో రెండు అత్యాధునిక ఇండోర్ స్టేడియాలు ఉన్నాయని, క్రీడాకారులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి సుమారు వందలాది మంది అండర్-17 క్రీడాకారులు (బాలబాలికలు) ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. మైదానం క్రీడాకారుల కోలాహలంతో ఆధ్యాత్మికంగా వెలిగిపోయింది. అంతకుముందు ఎమ్మెల్యే క్రీడాకారులకు పరిచయం చేసుకొని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు కళ్యాణ కానుక

**- సాలూరాలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**



**బోధన్, నిజమాబాద్ జిల్లా జనవరి 22(డీడీ9 వార్త) :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు కొండంత ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయని సాలూర తహసీల్దార్ శశి భూషణ్ అన్నారు. గురువారం సాలూర మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సాలూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆయన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఆడబిడ్డల వివాహం పేద కుటుంబాలకు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేస్తోందని తెలిపారు. ఈ పథకాలు నిరుపేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశను నింపుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్న రవి, సాలూర గ్రామ సర్పంచ్ సోక్కం లావణ్య రవి, ఫతేపూర్ సర్పంచ్ నూర్ అహ్మద్, ఉపసర్పంచులు భయ్యన్ సురేష్, మోసిన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లే జనార్ధన్, ఖాజాపూర్ అశోక్, ఇల్తేపు శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

**- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి**









**బాన్సువాడ, జనవరి 22(డిడి9 వార్త):** బాన్సువాడ పట్టణంలోని 19వ మరియు 5వ వార్డుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించి, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో 19వ, 5వ వార్డుల ప్రజలతో మాట్లాడారు. గత ఐదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే, రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బాధ్యతతో పనిచేసే ప్రతినిధులను ఎన్నుకుంటే వార్డులు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. బాన్సువాడ పట్టణం గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తర్వాత సుమారు రూ. 200 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మౌలిక వసతుల కల్పనతో పాటు పట్టణ సౌందర్యీకరణ, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్య రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించామని పేర్కొన్నారు. అనంతరం బీర్కూర్ మండలం మిర్జాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గిడ్డంగి భవనాన్ని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి గారు ప్రారంభించారు. ఈ గిడ్డంగి నిర్మాణానికి నాబార్డ్ నిధులు రూ. 10 లక్షలు, సొసైటీ నిధులు రూ. 13 లక్షలు వెచ్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బాన్సువాడ పట్టణం మరియు బీర్కూర్ మండలానికి చెందిన నాయకులు, ప్రజాప్రతి నిధులు, పార్టీ కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీంగల్‌లో జనసేన కార్యాలయం ప్రారంభం




**నిజామాబాద్ జిల్లా, జనవరి 22(డీడీ9 వార్త) :** భీంగల్ పట్టణంలో జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని జిల్లా కో-ఆర్డినేటర్ మచ్చ సుధాకర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మార్పు, పారదర్శక రాజకీయాల కోసమే పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారని, ఆ ఆశయాలను ప్రతి ఇంటికీ చేరుస్తామని పేర్కొన్నారు. బాల్కొండ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ శివసారి ఫణింద్ర మాట్లాడుతూ.. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయం ఒక వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ?కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు గణేష్ తేజ, నవీన్ రెడ్డి, జి. శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్ రామావత్, డి. నవీన్ కుమార్, బి. దిలీప్, తిరుపతి గౌడ్, మెస రమేష్, బోదిరే నరేష్?లతో పాటు వీరమహిళలు సరిత, సునీత తదితరులు పాల్గొన్నారు.


# బీర్కూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇసుక సమస్యపై నాయకుల చొరవ





**బాన్సువాడ, జనవరి 22(డిడి9 వార్త):**
బీర్కూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు ఇసుక సరఫరా సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులందరూ కలసి బీర్కూర్?కు చెందిన స్థానిక నాయకులను కలిసి తమ సమస్యను వివరించారు. లబ్ధిదారుల సమస్యను సీరియస్?గా తీసుకున్న నాయకులు వెంటనే స్పందించి మండల తహసీల్దార్ కి కలిసి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పారదర్శకంగా, న్యాయంగా ఇసుక సరఫరా చేయాలని కోరారు. దీనికి వెంటనే సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ కు ఇందిరమ్మ లబ్ధిదారులు మరియు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమస్య త్వరగా పరిష్కారమవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరమేష్ పంతులు, ఏఎంసీ వైస్ చైర్మన్ యమ రాములు, మాజీ ఎంపీపీ రఘు, విజయప్రకాష్, శశికాంత్, మేకల విట్టల్, బస్వరాజ్ పటేల్, ఆరిఫ్, లాయక్, వార్డు మెంబర్లు రఘు, ప్రశాంత్, మహేష్?తో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిగ్ అలర్ట్ ఈనెల 27న బ్యాంకుల సమ్మె



**హైదరాబాద్, జనవరి 22:** దేశవ్యాప్తంగా ఈనెల 27న సమ్మె 27) నిర్వహిస్తామని బ్యాంకు ఉద్యోగ సంఘాలుహెచ్చరించాయి. 5 రోజుల పని దినాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యూఎఫ్‌బీయూ) ప్రకటించాయి. సోమాజిగూడ ప్రెస్ క్లబ్?లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫోరం కన్వీనర్ ఆంజనేయ ప్రసాద్ మాట్లాడారు. రిజర్వ్ బ్యాంక్ ఇండియా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్(ఎల?సీ), జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్(జిఐసి) వంటి సంస్థలలో కొనసాగుతున్న విధంగా తమకు 5 రోజులను అమలు చేయాలని గత 15 ఏళ్లుగా పోరాడుతున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రతి రోజు 42 నిమిషాలు అధికంగా పనిచేస్తామని చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు అసహనం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ సెక్టార్లో పనిచేస్తున్న వారు సామాజిక జీవితానికి దూరం అవుతున్నందున ఈ విధానాన్ని అమలు చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఐదు రోజుల పని దినాలను తప్పనిసరిగా అమలు చేయాలని గత ఏడాది మార్చి 24, 25 తేదీలలో రెండు రోజుల సమ్మెకు పిలుపునివ్వడంతో అమలు చేస్తామని హామీ ఇచ్చి మరిచారని ఆంజనేయ ప్రసాద్ గుర్తు చేశారు. 9 నెలలుగా ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. ఖాతాదారులు సైతం తమ న్యాయమైన డిమాండ్?ను పరిష్కరించుకునేందుకు జరుగుతున్న సమ్మెకు మద్దతు పలకాలని ఆంజనేయ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. 2024 మార్చిలో వేతన సవరణ సెటిల్‌మెంట్ సమయంలో మిగతా రెండు శనివారాలు కూడా సెలవు ఇచ్చేందుకు ఇండియన్ బ్యాంక్ అసోసియేషన్? (ఐబీఏ), యూఎఫ్‌బీయూ మధ్య అంగీకారం కుదిరింది. తాజాగా ప్రకటించిన ఈ సమ్మె కార్యరూపం దాలిస్తే.. ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలపై వరుసగా మూడు రోజుల పాటు ప్రభావం పడనుంది. జనవరి 25, 26 తేదీల్లో బ్యాంకులకు సెలవులు. ప్రస్తుతం బ్యాంకు ఉద్యోగులు ఆదివారాలతో పాటు రెండవ, నాలుగో శనివారాలు సెలవు పొందుతున్నారు.

# వార్షిక తనిఖీల్లో ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

**- రికార్డుల నిర్వహణ, గ్రేవ్ కేసుల పురోగతిపై సమగ్ర సమీక్ష**

**- పోలీసు ఉద్యోగం సేవాభావం, బాధ్యతతో కూడినది : జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,**










**కామారెడ్డి, జనవరి 22(డిడి9 వార్త):** వార్షిక తనిఖీలలో భాగంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, గురువారం ఎల్లారెడ్డి సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశం ఇచ్చారు. తదుపరి కార్యాలయ రికార్డుల నిర్వహణ, ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన ఎస్పీ, దర్యాప్తులో ఉన్న గ్రేవ్ కేసుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ఎలాంటి కేసులు పెండింగ్?లో ఉండకుండా సత్వర చర్యలు తీసుకోవాలని, నేరాలు జరిగిన ప్రాంతాలను సర్కిల్ మ్యాప్?లో స్పష్టంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం కేవలం వృత్తి మాత్రమే కాదని, అది బాధ్యతతో పాటు సేవాభావాన్ని కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి అధికారి శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. గ్రేవ్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు త్వరితగతిన పూర్తిచేయాలని, అవసరమైన చోట టెక్నికల్ సపోర్ట్ వినియోగించుకోవాలని తెలిపారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సర్కిల్ పరిధిలోని కేడీ, సస్పెక్ట్ మరియు రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలను "క్రైమ్ హాట్ స్పాట్స్"గా గుర్తించి భద్రతను బలపరచాలని, సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను "బ్లాక్ స్పాట్స్"గా గుర్తించి, అక్కడ రంబుల్ స్ట్రిప్స్, ఇసుక డ్రమ్స్, సూచిక బోర్డులు వంటి ముందస్తు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. డయల్ 100 కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకునేలా స్పందన వేగాన్ని పెంచాలని, బ్లూ కోల్ట్స్ మరియు పెట్రోల్ వాహనాలు 24ఇ7 గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజారెడ్డికి సూచించారు. ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ యస్. శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రాజారెడ్డి, సర్కిల్ పరిధిలోని ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.